# ప్రేమే నేరమౌన?

సుసర్ల సర్వేశ్వరశాస్త్రి & అంధవరపు మల్లిబాబు

"ఆంటీ, ఆంటీ" అంటూ లోపలకు ప్రవేశించింది వసంత.

"ఏమ్మా" పైట చెంగుతో తడి చేతులు తుడుచుకుంటూ లోపలనుండి వచ్చింది శాంతమ్మ.

ఏం లేదాంటి నీతో చిన్నపనుండి వచ్చాను."

"చెప్పమ్మా! నీకు సంశయ మెందుకు?"

"మరి.... మరి...."

"ఏంటమ్మా! మరి, మరి అంటూ చిన్నపిల్లలాగ. నా దగ్గర భయమెందుకు? చెప్పు."

"నీ కిప్పుడు తీరుబడుందా ఆంటీ? తరువాత రానా?"

"నాకు పనేముందమ్మా! దా, లోపల కూర్చుని మాట్లాడుకుందాం."

వసంత శాంతమ్మను అనుసరించింది.

"ఆ! ఇప్పుడు చెప్పమ్మా నీ పనేమిటి?"

"పనంటే .... మరి .... నాకో విషయంలో నీ సహాయం కావా లాంటీ?"

"నా సహాయం నీ కెందుకమ్మా? నువ్వు చెప్పింది చేయడానికి సిద్ధపడే నీ తల్లిదండ్రు లున్నారు. అలాంటిది నువ్వు నా సహాయాన్ని వాంఛించడమా?"

"లేదాంటి ఇది అలాంటి సహాయం కాదు."

"మరేమిటి?"

"నేనోఅబ్బాయిని ప్రేమించానుఆంటీ"

శాంతమ్మ ఉలిక్కి పడింది. వసంత ఓ అబ్బాయిని ప్రేమించిందా? తను నమ్మలేక పోతోంది.

"నిజమా వసంతా?" విస్మయంగా అడిగింది.

"నిజం ఆంటీ! ఈ విషయం మా ఇంట్లో చెప్పి మా పెళ్ళికి వాళ్ళని ఒప్పించాలి. మీ రంటే అమ్మా, నాన్నకి ఎంతో మంచి ఒపీనియన్‌వుంది. అందుకే మీ దగ్గర కొచ్చాను." వాళ్ళకు నచ్చ చెప్పి ఒప్పించే శక్తి నీలోనే వుంది."

"నువ్వు బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చావా?"

"బాగా ఆలోచించే కులాంతర వివాహానికి సిద్ధపడ్డాను. నా నిర్ణయంలో తప్పుందని అభిప్రాయ పడుతున్నావా ఆంటీ?"

"తొందరపడుతున్నావేమో ఆలో

ించు ఇలాంటి వివాహాలవల్ల భవిష్యత్‌లో ఎదురయ్యే ఇబ్బందులు ఆలోచించావా?"

"అతను నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించా డాంటీ. తప్పక వివాహం చేసుకుంటా నన్నాడు.నేను లేకపోతే తన జీవితమే లేదన్నాడు."

"ప్రేమించాను అన్న ప్రతీ మగాడు సాధారణంగా చెప్పేకబుర్లేనమ్మా అవన్నీ. వాటిల్లో వాస్తవమేంతో గ్రహించలేక స్త్రీలు దగాపడుతున్నారు. ఇప్పుడు అతనేం చెప్పినా మధురంగానూ, పచ్చి నిజాలుగానూ అనిపిస్తాయి. అందుకేనేమో ప్రేమ గుడ్డిది అన్నారు."

లొంగితే అనుభవించి పిప్పిచేసి వదిలేస్తారు. లొంగకపోతే అపవాదులువేసి పుకార్లు సృష్టించి నువ్వొక కులటగా ముద్రవేయించి, విసిగించి చివరకు ఆత్మహత్య చేసుకునే స్థితికి దిగజారుస్తారు. వీటన్నిటినీ తట్టుకోగల ఆత్మధైర్యం నీలోవుందా? అయితే అందరి ప్రేమ వివాహాలు ఇలాగే అవుతాయని చెప్పలేము. పెళ్ళిచేసుకునేవాడు ఈ సమస్యలన్నీ తట్టుకో గలిగితే తప్పక అవి జయప్రదం అవుతాయి. ఇవన్నీ నేను సినిమాలు చూసి, నవలలు చదివి చెప్పటం లేదు. అనుభవంతో చెబుతున్నాను" అనుభవంతో...."

"ఆంటీ! ఏమిటి మీరంటుంది" మీరు అనుభవంతో చెబుతున్నారా ? అంటే మీరు....మీరు...."

"అవునమ్మా నీలాగే నేను ప్రేమించాను. తల్లిదండ్రులను కాదని వివాహం చేసుకున్నాను. ఆ తరువాత....తరువాత"

"చెప్పాంటీ" .... కుతూహలంగా అడిగింది వసంత.

"చెబుతానమ్మా! తప్పక చెబుతాను" ....గతాన్ని నెమరువేసుకుంటూ చెప్పడం ప్రారంభించింది.

* * *

తొందరగా నడుస్తూ కాలేజీనుండి ఇంటికి వెడుతున్న శాంతి ఎవరో పిలిచి నట్లయి వెనుతిరిగి చూసింది.

"క్షమించండి. నేను ఇలా మిమ్మల్ని పిలవడం, కలియడం సభ్యత కాక పోయినా తప్పనిసరయ్యింది. రోడ్డుమీద మీతో వివరంగా మాట్లాడే అవకాశం లేదు. అందుకే అన్ని విషయాలు విపులంగా ఈ లేఖలో రాసాను. సావధానంగా చదివి అభిప్రాయం తెలియచేయండి".... ఒక లేఖ అందించి గబగబా వెళ్ళి పోయాడు మనోహర్.

"తను ఉత్తరం తీసుకుని పొరపాటు చేసిందా? అందులో ఏం రాశాడో? మనోహర్ తన క్లాసే అయినా అతనితో పెద్దగా పరిచయంలేని తనకు ఇలా ఉత్తరం ఇచ్చాడేమిటి ? అన్నట్లు ఈ మధ్య తనను కొద్దిగా నిశితంగానే పరిశీలిస్తున్నాడు. అందరితోనూ మంచిగానే ఉంటున్నాడు. అందుకే అతనంటే మంచి అభిప్రాయంఉంది. బహుశా అందువల్లనేనేమో ఉత్తరం పుచ్చుకోగలిగింది"....ఆలోచనలతో సతమతమవుతూ ఇంటికి చేరింది.

వేడివేడి కాఫీతాగి గదిలో కెళ్ళి మనోహర్ ఇచ్చిన ఉత్తరాన్ని విప్పింది.

డియర్ శాంతి :

ఈ సంబోధన మీకు ఆగ్రహం తెప్పిస్తుందో, ఆనందం కలిగిస్తుందో తెలియదుగాని నాలో చాలాకాలంగా మిమ్మల్ని చూడగానే మనసు స్పందిస్తూ ఉంటుంది. ఏమిటో నాలోని భావాల్ని సరిగా వ్యక్తంచేయలేక పోతున్నాను. అయినా సూటిగా చెప్పేస్తున్నాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే వివాహం చేసుకోడానికి నేను సిద్ధంగా వున్నాను. అన్ని విషయాలు వివరంగా మాట్లాడుకుందాం. అంగీకారమైతే రేపు నెహ్రూ పార్కుకి రండి.

ఇట్లు
మనోహర్.

ఉత్తరం పూర్తిచేసిన శాంతి సందిగ్ధావస్థలో పడింది. మనోహర్ ఆహ్వానాన్ని మన్నించాలా? ఈ పెళ్ళికి తల్లిదండ్రులు అంగీకరిస్తారా? ఇంతలా ఆలోచిస్తోంది. అంటే అతనిపై తనలో?.... ఏమైనా రేపు అతణ్ణి కలుసుకుని కొన్ని సందేహాలను నివృత్తి చేసుకోవాలి.

* * *

'రా, కూర్చో'.... శాంతిని చూసి చోటు చూపించాడు మనోహర్.

చెట్ల వెనక మౌనంగా కూర్చుంది.

కొంతసేపు ఎవరూ మాట్లాడలేదు. ఏమిటి మాట్లాడాలి? ఎలా ప్రారంభించాలో తెలియక ఇద్దరూ సతమతమవుతున్నారు.

చివరికి మనోహర్ ప్రారంభించాడు.

"నీకు ఏవిషయంలోనైనా సందేహాలుంటే అడుగు శాంతి."

అతని ఏకవచన సంబోధనతో ఎందుకో ఆమెకి ఆట్టే నచ్చలేదు.

"ఏవేవో అడగాలనుకున్న శాంతి ఏమీ అడగలేకపోతోంది. చివరకి మన ఈ కులాంతర వివాహానికి మన పెద్దవాళ్ళు అంగీకరిస్తారా?" మనసులో సందేహం బయటపెట్టింది.

"పెద్దవాళ్ళు అంగీకరించకపోవచ్చు మనం తెగించి ముందడుగువేసి రిజిష్టర్ మేరేజ్ చేసుకున్నానాదే ప్రస్తుతం సంఘాన్నిపీడిస్తున్న వరకట్నదురాచారం, వివాహాలలో ఆడంబరత, కుల – మత విద్వేషాలు తొలగిపోతాయి. నా మీద నమ్మకముంటే, ఈ దురాచారాలు మారాలని ఉంటే నాతో సహకరించు."

సంఘం అంటే మనలాంటి వ్యక్తుల కలయికేగాని ప్రత్యేకంగాపుట్టుకురాలేదు. మనలాగే అందరూ ముందంజ వేస్తేనే నవసమాజం ఏర్పడి, నూతన దృక్పథం ఏర్పడుతుంది. ఏమంటావు?"

"ఏమంటాను, మీ అభిప్రాయాలతో నూటికినూరుపాళ్ళు ఏకీభవిస్తున్నాను నాకు అంగీకారమే."

"మన పరీక్షలు పూర్తయిన వెంటనే వివాహం చేసుకుందాం. అంతవరకూ" శాంతి చేతిని అందుకుని మృదువుగా స్పృశించాడు.

* * *

పరీక్షలవగానే శాంతి, మనోహర్ రిజిషర్ మేరేజ్ చేసుకొని 'హైద్రాబాదులో కాపురం పెట్టారు. ఒక సంవత్సరంపాటు ఒడుదుడుకులు లేకుండా

సాగిన కాపురంలో ఓ పాప ప్రవేశించింది.

కాలచక్రంలో మరో రెండు సంవత్సరాలు దొర్లాయి. పెరగని జీతం, పెరుగుతున్న ధరలను అందుకోలేక పోతోంది. అవసరాలు, వాటిని సమకూర్చ వలసిన వ్యక్తుల సంఖ్య ఎక్కువ కావడంతో మనోహర్ ఆర్థికంగా సంక్షోభ స్థితిలో పడ్డాడు. పనిచేస్తున్న ప్రయివేటు సంస్థ చిన్నది కావడంవల్ల సంపాదన సంతృప్తికరంగాలేదు.

ఇద్దరికి వాళ్ళ కుటుంబాలతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. అటువైపు నుంచి ఎటువంటి సహాయం రాకపోవడంతో అతని సంపాదనతో సర్దుకోవడం కష్టంగా ఉంది. పోనీ ఇంతకన్నా మంచి ఉద్యోగం సంపాదిద్దాం అంటే సాధ్యం కావడంలేదు. కులానికి, రికమెండేషన్‌కి, డబ్బుకి ఉద్యోగం ఇవ్వడంలో ప్రాముఖ్యత లభిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆ ఆశ అంతరించింది.

మనోహర్‌లో అశాంతి, నిరాశా, నిస్పృహ చోటు చేసుకున్నాయి. ఎందుకో ప్రతీ విషయానికి చిరాకు ప్రదర్శిస్తున్నాడు. ఈ పరిస్థితుల్లో మనశ్శాంతి కలిగిస్తామని మిత్రులు 'మందు' రుచి చూపించారు.

మానసిక బాధను మరచిపోవడానికి ప్రారంభించిన ఆ అలవాటు వ్యసనంలోకి దారితీసింది. ఇంటిసంగతి పట్టించుకోవడం మానేశాడు. శాంతి ఎంతో చెప్పి చూసింది. కాని మైకంలో ఉండే మనోహర్‌కి అవి రుచించకపోగా ఆమెపై చేయి చేసుకుంటున్నాడు.


జ్వరంతో తీవ్రంగా బాధపడుతున్న కూతురికి సకాలంలో వైద్యం చేయించలేకపోయినా యాంత్రికంగా ఆమె శవానికి అంత్యక్రియలు మాత్రం చేయగలిగాడు.

ఈపరిసితిలో శాంతికి ఏం చెయ్యాలో బోధపడలేదు. పోనీ తనుకూడా ఉద్యోగం చేద్దామంటే సర్టిఫికెట్లు తెచ్చుకోలేదు. పోనీ చిన్నచిన్న పనులు ఎవరింట్లోనైనా చేద్దామంటే మనోహర్ అంగీకరించడంలేదు.

వారం రోజులై మనోహర్ ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందింది. అతని స్నేహితుల్ని వాకబు చేయగా అతను పైరాష్ట్రానికి వెళ్ళిపోయినట్లు తెలిసింది.

శాంతికి ఏంపాలుపోలేదు. ఈస్థితిలో ఇంటికి వెళితే ఆదరిస్తారన్న నమ్మకం లేదు పైగా ఊళ్ళో వాళ్ళ వెటకారాలు తను ఎదుర్కోవలసి వస్తుంది. తన కాళ్ళపై తను నిలవగలిగే ప్రయత్నం చేసుకోవాలి.

శాంతి చేసే పనికన్నా ఆమెను వాంఛిస్తున్నారు చివరకు అదే వీధిలో ఉన్న రీటా అనే ఆమెవల్ల ఒక ఆంగ్లో ఇండియన్స్ ఇంట్లో వాళ్ళ బేబీకి టీచర్‌గా, ఆయాగా కుదిరింది. ఆంగ్లో ఇండియన్స్ ఆమె పరిస్థితికి ఎంతో విచారించారు. ఆమె ఆత్మాభిమానం దెబ్బతినకుండా చూస్తున్నారు. అందుకే ఆమె వేరేగా ఉంటానంటే అభ్యంతరం చెప్పకపోగా వసంత ఫాదర్‌తో మాట్లాడి వాళ్ళింట్లోనే ఒక గది అద్దెకు ఇప్పించారు. వసంతఒక్కతే




కూతురవడంవల్ల ఆమెకు సహాయంగా వుంటుందన్న ఉద్దేశ్యంతో శాంతిని తమ ఇంట్లో ఒక వ్యక్తిగానే చూసుకుంటు న్నారు. శాంతి కూడా తన మంచితనంతో, తెలివి తేటలతో వాళ్ళలో బాగా కలిసి పోయింది.

* * *

ఆమె కథ వింటూ కదలిపోయింది వసంత.

అది చూసి శాంతమ్మ "ప్రేమవివాహా లన్నీ ఇలాగే విఫలం చెందుతాయనుకో కూడదు. కుర్రాడు బుద్ధిమంతుడు. దృఢ నిశ్చయం కలిగినవాడు ఆర్థికంగా నిల దొక్కుకున్న వాడైతే నష్టం లేదు. నువ్వుకూడా ఉద్యోగం చేసుకుంటే ఇద్ద రికీ ఉపయోగంగా ఉంటుంది"....అంటూ ఉత్సాహ పరిచింది.

ఆమెవైపు కృతజ్ఞతగా చూసింది వసంత.

"మీ జీవితంలాగే నాజీవితం కూడా

"నువ్వు పెళ్ళికొడుకును చూసి, అన్ని విషయాలు క్షుణ్ణంగా మాట్లాడి నీ నిర్ణయం తెలియచేయి. అన్నట్లు రేపు వాళ్ళ ఇంటికి రమ్మన్నాడు. వాళ్ళ నాన్న గారికి పరిచయంచేసి మా వివాహ విష యం తేల్చేస్తానన్నాడు."

వసంత మాటలు విని చిన్నగా నవ్వింది శాంతమ్మ.

"రేపు తప్పకుండా వాళ్ళ ఇంటికి వెళదాం."

శాంతమ్మ మాటతో వసంత మనస్సు తేలికపడి 'థాంక్యూ ఆంటీ' అంటూ గంతులేస్తూ ఇంట్లోకి వెళ్ళిపోయింది.

* * *

అవుతుందని ఎందుకనుకుంటున్నారు. మీరు ఎన్నో తప్పటడుగులు వేయబట్టే మీ ప్రేమ వివాహం సక్సెస్ కాలేదు. సరియైన ఉద్యోగం రాకుండా పెళ్ళిచేసు కోడం మొదటితప్పు. ఆర్థికంగా చిక్కులు ఏర్పడినప్పుడు భార్యతో సంప్రదించి, ఆమె సర్టిఫికెట్లు తెప్పించి ఉద్యోగం చేయించే ఏర్పాటు చెయ్యక

పోడం రెండో తప్పు. ఆడది ఉద్యోగం చేసి తెచ్చే సంపాదన మగాణ్ణి నేను తినడమా అనే పురుష అహంకారంతో ప్రవర్తించడం మరొకతప్పు. పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోక మిమ్మల్ని హేళన చేసిన మిత్రులే మిమ్మల్ని వ్యసనాలకు బానిసలుగా చేస్తుంటే ప్రతిఘటించలేకపోడం తప్పు-కాదా? మిమ్మల్నే నమ్ముకుని తనవారందర్నీ దూరంచేసుకున్న మీ భార్యను నిస్సహాయస్థితిలో వదిలేసి పిరికిపందలా పారిపోడం క్షమించరాని నేరం. తరువాతైనా ఆమె గురించి వాకబు చేసారా? ఇప్పుడు నా ప్రేమ వివాహాన్ని అంగీకరించకపోడం మళ్ళీ మీరు చేస్తున్న తప్పు" తండ్రిమీద ఆవేశపడ్డాడు మధు.

"నువ్వు ఈ మాటలన్నందుకు నేనేం బాధపడడంలేదు బాబు! నువ్వుచెప్పినట్లు క్లిష్ట పరిస్థితుల్లో ఆత్మధైర్యంతో ప్రవర్తించకుండా పిరికిపందలా పైరాష్ట్రం పారిపోయాను. అక్కడ మీ అమ్మను వివాహం చేసుకొన్నాను. కాని దురదృష్టం ఇంకా నన్ను వెంటతరుముతూనే వుంది. నీ కొన్ను కష్టమై ఆమె నీవు పుట్టిన కొద్దిసేపట్లోనే ఈ లోకం విడిచి వెళ్ళిపోయింది. నిన్ను చూసుకుంటూ మన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోడంలో కాలం ముందుకు తోసుకుంటూ వెళ్ళిపోయింది. నా మొదటి భార్య గురించి ఎంత వాకబుచేసినా వివరాలు తెలియలేదు. నా జీవితంలా నీ జీవితం కాకూడదనే ఈ పెళ్ళికి అంగీకరించడం లేదు. నీ ఆదర్శాలకు జేజేలు కొట్టేవారే నీ జీవితాన్ని క్లిష్ట పరిస్థితులకు గురిచేస్తారు. సంఘాన్ని ఎదిరించడం అంటే ఏటికి ఎదురీదడమే. బాగా ఆలోచించు"

"మీరు ఎటువంటి సందేహాలు ఉంచుకోకుండా ఈ పెళ్ళికి అంగీకరించండి. వసంతకు నేను ఎన్నడూ అన్యాయం చేయలేను. చేయను."

వసంత నెమ్మదిగా తలుపుమీద కొట్టింది.

మధు తలుపుతీసి వారిద్దరినీ లోపలికి ఆహ్వానించాడు.

లోపలకు అడుగుపెట్టిన శాంతమ్మ సోఫాలో కూర్చున్న వ్యక్తినిచూసి అవాక్కయిపోయింది.

సోఫాలో కూర్చున్నవ్యక్తి సంభ్రమాశ్చర్యాలతో దిగ్గున లేచాడు.

"మీరు...మీరు...." అతణ్ణి చూస్తూ తడబడింది శాంతమ్మ.

"మీరు....నువ్వు .... నువ్వు .... శాంతివికదూ?....ఆనందంతో తబ్బిబ్బు అవుతూ ఆ వ్యక్తి. "ఔనండీ నేనే! అంటూ అతనిముందు కూలబడిపోయింది.

ఇద్దరూ తేరుకున్నారు. "జరిగిందేదో జరిగిపోయింది. గతం తలచుకుని బాధపడేకన్నా భవిష్యత్ గురించిఆలోచిద్దాం. మధులాంటి కొడుకు ఉన్నందుకు మనం ఎంతో గర్వించాలి. మనం సాధించలేనిది అతనిచేత సాధింప చేయాలి. అతను ప్రేమించిన అమ్మాయి ఎవ్వరోకాదు. ఇప్పుడు నాతో వచ్చిన అమ్మాయే. ఎటువంటి అనుమానం లేకుండాఈపెళ్ళికి ఒప్పుకోండి. వాళ్ళకి మనం పూర్తిసహకారం, ధైర్యం అందచేసి మన జీవితాల్లో జరిగిన పొరపాట్లు జరక్కుండా చూసుకుందాం.

"మీ మాటలు నేను బలపరుస్తున్నానుప్రోయ్"అన్నట్లు గడియారం ఎనిమిది గంటలు కొట్టడం ప్రారంభించింది.